మండలాభివృద్ధికి కృషి

మాజీ ఎంపీపీకి కేక్ తినిపిస్తున్న నాయకులు

తాంసి, ఆగస్టు 15: రానున్న రోజుల్లో మండలాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మాజీ ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం బండల్‌నాగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పలువురు నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాటిపల్లి రాజు, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు సదానందం, నాయకులు లింగారెడ్డి, గంగన్న, నారాయణ, వెంకన్న, విలాస్, ధనుంజయ్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ అవార్డు

అవార్డుకు ఎంపికైన విద్యార్థులతో అధికారులు

ఎదులాపురం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్టుకు సంబంధించిన నూతన ఆవిష్కరణలు ఎంపికయ్యాయి.. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారుడు అహ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్ రాజర్షి షా ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిస్టిక్ ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ టేకం సాయికిరణ్, ఈడీఎం రవి బండి, కదం ప్రణీత్, దివ్యరాణి, పవార్ శాలిని, ఆత్రం విలాస్, సాయి, తేజస్వి, సోనియా వాటిని ప్రదర్శించారు.

వైకుంఠట్రస్టులో జ్ఞాపికలు అందజేత

ప్రోత్సాహక జ్ఞాపికలు ప్రదానం చేస్తున్న డాక్టర్ రవికిరణ్‌యాదవ్

భీంపూర్, ఆగస్టు 15 : ఆదిలాబాద్‌లోని సాయి వైకుంఠట్రస్టులో గురువారం పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, ప్రముఖ హోమియో వైద్యులు కాడిగిరి రవికిరణ్‌యాదవ్ అక్కడ వివిధ ఉపాధి శిక్షణలో ఉన్న యువతులకు ప్రోత్సాహక జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రవి, ఆశన్న, శ్రీనివాస్, కావటి రమేశ్, నవీన్‌యాదవ్, మట్ట శ్రీనివాస్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు చెక్కు పంపిణీ

చెక్కును అందజేస్తున్న రాజయ్య, కలెక్టర్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 15 : నిర్మల్ జిల్లాలోని మహిళా ప్రగతి సమైక్యకు మంజూరైన రూ.120 కోట్ల చెక్కును డీఆర్డీవో విజయలక్ష్మి చేతుల మీదుగా మహిళా సంఘ సభ్యులకు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య, కలెక్టర్ అభిలాష అభినవ్ అందజేశారు. గురువారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వారికి అందజేశారు. కార్యక్రమంలో నిర్మల్ ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుకున్న మత్స్యకారులు

తెప్పపై జెండాను ఎగురవేస్తున్న మత్స్యకారులు

లోకేశ్వరం, ఆగస్టు, 15 : మండలంలోని గోదావరి నదిలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు తెప్పపై జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో కిశోర్, శ్రీకాంత్, శరత్, ముత్యం, సురేశ్, సందీప్, సాయి, కిరణ్, పోశెట్టి ఉన్నారు.

సిడాం శంభు విగ్రహ కమిటీ ఎన్నిక

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 15 : ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన నాయకుడు దివంగత సిడాం శంభు విగ్రహ ఏర్పాటు కమిటీని గురువారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పంద్ర జైవంత్‌రావ్, వైస్ చైర్మన్‌గా పుర్క బాపురావ్, కనక యాదోరావ్, మెస్రం శేఖర్, పెందూర్ ప్రభాకర్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఆత్రం తిరుపతి, ప్రచార కార్యదర్శిగా ఆడ హన్మంత్‌రావ్, సాంస్కృతిక కార్యదర్శిగా సెడ్మాకి సీతారాం, కోశాధికారిగా వినాయక్, సలహాదారులుగా నైతం చిత్రు, మర్సుకోల తిరుపతి, బొంత ఆశారెడ్డి, పంద్రం మానిక్‌రావ్, మరప బాజీరావ్, పెందూర్ అనిల్, తొడసం సునీల్‌ను ఎన్నుకున్నారు.

రక్తహీనత నిర్మూలనకు పౌష్టికాహారం తప్పనిసరి

నార్నూర్, ఆగస్టు 15 : రక్తహీనత నిర్మూలనకు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆత్రం ఉమా అన్నారు. నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా ఖంపూర్ గ్రామంలో సంపూర్ణత అభియాన్ గ్రామ సభ గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి కాశీరాం, మాజీ ఎంపీటీసీ ఏత్మాబాయిధర్ము, సలాం, కేశవ్‌పటేల్, శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు శారద, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎదులాపురం: జాతీయ జెండా వందనం చేస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

బోథ్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

త్రివర్ణ శోభితం.. మదినిండా సంబురం

భైంసా: బీఆర్ఎస్ కార్యాలయంలో ...

భైంసాటౌన్: వానల్‌పాడ్‌లో 300ఫీట్ల జాతీయ జెండా

ముథోల్ : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్

జైనథ్: తహసీల్ కార్యాలయంలో..

బేల: మండల పరిషత్ కార్యాలయంలో..

దస్తురాబాద్ : వివిధ వేషధారణలో విద్యార్థులు

నిర్మల్ చైన్‌గేట్: త్రివర్ణ పతాకం ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాము

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ఎదులాపురం/జైనథ్/బేల/బోథ్/ఇచ్చోడ/తాంసి/గుడిహత్నూర్/నేరడిగొండ/బజార్‌హత్నూర్/భీంపూర్/తలమడుగు/ఉట్నూర్‌రూరల్/ఇంద్రవెల్లి/నార్నూర్, ఆగస్టు 15 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా గురువారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరూరా, వాడవాడనా జాతీయ జెండా రెపరెపలాడింది. విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకోగా మహనీయుల త్యాగాలను ఉపాధ్యాయులు వివరించారు. ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, కలెక్టర్ బంగ్లాలో, కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షా, పోలీస్, ఎస్పీ క్యాంపు కార్యాలయాల్లో ఎస్పీ గౌష్ ఆలం, కోర్టు కార్యాలయ ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు, రిమ్స్ మెడికల్ కళాశాల ఆవరణలో డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, బోథ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నిర్మల్‌అర్బన్/నిర్మల్‌చైన్‌గేట్/సోన్/సారంగాపూర్/లక్ష్మణచాంద/దిలావర్‌పూర్/లోకేశ్వరం/ముథోల్/తానూర్/కుభీర్/కడెం, ఆగస్టు 15 : నిర్మల్‌లోని గాంధీ పార్కు, ట్యాంకుబండ్, ప్రెస్ క్లబ్‌లో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ జాతీయ జెండా ఎగురవేశారు. కలెక్టర్, క్యాంపు కార్యాలయాల్లో కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ క్యాంపు, జిల్లా పోలీసు కార్యాలయాల్లో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అధికారి కేపవీ ఎస్ ప్రసాద్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అధికారి దుర్గా ప్రసాద్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ గంగారెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో రత్న కళ్యాణి, వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, వైద్య కళాశాల దవాఖానలో సూపరింటెండెంట్ డా. సునీల్, డీసీహెచ్ఎస్ కార్యాలయంలో డీసీహెచ్ఎస్ డా. సురేశ్, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో డా. సరోజ, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో నాగమణి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము జాతీయ జెండాను ఎగురవేశారు. సోన్, సారంగాపూర్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, లోకేశ్వరం, ముథోల్, తానూర్, కుభీర్, కడెం మండలాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

భైంసా/భైంసాటౌన్/కుంటాల/బాసర/ఖానాపూర్/దస్తురాబాద్/పెంబి/ఆగస్టు 15 : భైంసా ఏరియా దవాఖానలో, ఎంపీడీవో కార్యాలయంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ అవినాశ్‌కుమార్, కోర్టులో న్యాయమూర్తి దేవేంద్రబాబు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, భైంసా మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకుడు విలాస్ గాదేవార్, రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నైలు జాతీయ జెండాను ఎగురవేశారు. వానల్‌పాడ్‌లో 300మీటర్ల జాతీయ జెండాతో శోభాయాత్ర నిర్వహించారు. కుంటల మండల పరిషత్ కార్యాలయంలో డీపీవో శ్రీనివాస్, బాసర ట్రిపుల్‌ఐటీలో వీసీ వెంకటరమణ, ఆలయంలో ఈవో విజయరామారావు, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజురా సత్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దస్తురాబాద్, పెంబి మండలాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎదులాపురం, ఆగస్టు 15 : ఆదిలాబాద్‌లోని గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, క్యాంప్ ఆఫీస్‌లో ఎంపీ నగేశ్‌తో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ జాతీయ జెండా ఎగురవేసి గీతాన్ని ఆలపించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జోగు ప్రేమేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎదులాపురం: పోలీసులు అధికారులతో ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

లక్ష్మణచాంద: జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ జానకి

కడెం: మండల పరిషత్ కార్యాలయంలో ...

కుంటాల: జెండా వందనం చేస్తున్న డీపీవో, అధికారులు



ఎదులాపురం: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం :రిమ్స్ మెడికల్ కళాశాలలో ..

ఉట్నూర్‌రూరల్: మత్తడిగూడ రాయిసెంటర్‌లో..

ఎదులాపురం: జెండా ఎగురవేస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

భైంసా: ప్రభుత్వ ఏరియా దవాఖానలో జెండాకు వందనం చేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ఇంద్రవెల్లి: పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న తహసీల్దార్

ఇచ్చోడ: ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

నేరడిగొండ : తహసీల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కలీం

గుడిహత్నూర్: మండల పరిషత్ కార్యాలయంలో..

నార్నూర్: మహాగావ్‌లో జెండా ఎగురవేస్తున్న పారిశుధ్య కార్మికుడు

గురుకుల పాఠశాలకు ప్రశంసాపత్రం

ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉపాధ్యాయురాలు

తాంసి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్‌లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో నాగపూర్ మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు.

గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ కృషి

జాతీయ జెండా ఎగురవేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఉట్నూర్, ఆగస్టు 15: గిరిజనులను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ మహనీయులైన అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గిరిజనుల అభివృద్ధికి ఆర్థిక సాయ పథకం అమలు, వనబంధు, కల్యాణయోజన, సీసీడీపీ ద్వారా పీటీజీ గిరిజనుల అభివృద్ధి, భూ బదలాయింపు చట్టం ద్వారా గిరిజనులకు మేలు, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఆగస్టు 15: బోథ్‌లోని క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ గురువారం పంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా శాలువాలతో సత్కరించారు. వారి సమస్యల సాధన కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, తాహెర్ బిన్ సలాం, రాజు, తిరుమల్ గౌడ్, డాక్టర్ స్వామి, అల్లకొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

శ్రీకాంత్ చారికి నివాళి

భైంసా, ఆగస్టు 15 : భైంసాలో గురువారం తెలంగాణ మొట్టమొదటి అమర వీరుడు శ్రీకాంత్ చారికి ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాళులర్పించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, సోలంకి భీంరావ్, తోట విజయ్, పోశెట్టి ఉన్నారు.

గోల్కొండ కోటలో కళాకారుల ప్రదర్శన

గోల్కొండ కోటలో ప్రదర్శించిన మండల కళాకారులు

ఇచ్చోడ, ఆగస్టు 15 : గోల్కొండ కోటలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మండలంలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళ సంక్షేమ సంఘం కళాకారులు ప్రదర్శన చేశారు. డెంసా కొమ్ము కోయ ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్, కార్యదర్శి ఆనంద్, గంగారం, నితీశ్, రాము, కళాకారులు సుజాత, అనసూయ, జల్కర్ దేవి, లక్ష్మి, వనత, పద్మ, సరస్వతి, తులసి, లలిత, జ్యోతిలక్ష్మి, కల్యాణి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బోథ్, ఆగస్టు 15: సొనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి గాజుల పోతన్న రూ.10 వేలు ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాదనకుర్తి రెండవ బ్రిడ్జికి మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ నామకరణం

బాదనకుర్తి బ్రిడ్జికి రాథోడ్ రమేశ్ నామకరణం చేస్తున్న గ్రామస్తులు

ఖానాపూర్ రూరల్, ఆగస్టు 15: ఖానాపూర్ మండలం బాదనకుర్తి మీదుగా వెళ్తున్న పవిత్ర గోదావరి నది రెండవ బ్రిడ్జికి మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పేరుతో నామకరణం చేశారు. ఇప్పటి నుంచి ఆయన పేరుతో బ్రిడ్జిని పిలుద్దామని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్శపు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ నవీన్, మురళి, నగేశ్, లింబాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండు బైకుల ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

కుంటాల, ఆగస్టు 15 : మండలంలోని అందకూర్ నుంచి కుంటాలకు వచ్చే దారిలో గల పెంచికల్‌పాడ్ కూడలి వద్ద రెండు బైకులు ఢీ కొన్న ఘటన గురువారం చోటు చేసుకుంది. అటువైపు వెళ్తున్న వాహన చోదకులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. బాధితుడిని భైంసాలోని దవాఖానకు తరలించారు.

ప్రమాదవశాత్తు ఒకరి మృతి

బాసర, ఆగస్టు 15 : బాసర గోదావరి నదిలో ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బాసర రవీంద్రపూర్ కాలనీకి చెందిన అశోక్ ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. అశోక్ గురువారం ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సవారీ బంగ్లా షెడ్డుకు నగదు అందజేత

బోథ్, ఆగస్టు 15: సొనాల గ్రామ సవారీ బంగ్లా షెడ్డు కోసం గురువారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆ సహాయాన్ని మాజీ సర్పంచ్ సదానందం నిర్వాహకుడు పరమేశ్వర రవికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు జీవన్, భోజరాజు, బీఆర్ఎస్ సొనాల గ్రామ కమిటీ అధ్యక్షుడు సోమన్న పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం కార్యవర్గం

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 15 : నిర్మల్‌లోని బేస్తవారిపేట కాలనీలో గురువారం మున్నూరు కాపు సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా తోట రమేశ్, ఉపాధ్యక్షుడిగా ఆకుల అశోక్, ప్రధాన కార్యదర్శిగా గుమ్ముల అశోక్, కోశాధికారిగా తోట రవి, కార్యనిర్వాహక అధికారిగా తోట రమేశ్‌ను ఎన్నుకున్నారు.

పూర్వ విద్యార్థి నగదు ప్రోత్సాహం

కుంటాల, ఆగస్టు 15: కుంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023- 24 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకొని మెరుగైన జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి జామ్‌కు చెందిన అల్లాడి కవిత గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగదు ప్రోత్సాహం అందించారు. చాబంతి, లక్ష్మి, మయూరి, ఓంకార్ విద్యార్థులకు రూ. 10వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.